# ట్రాఫిక్ సమస్యలను డిప్యూటీ కమిషనర్ తో కలిసి పరిశీలించిన

- ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి







**దుండిగల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** గురువారం దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , గండి మైసమ్మ చౌరస్తా మరియు మేడ్చల్ రోడ్డు ట్రాఫిక్ సమస్యలను ఏ సి పి ట్రాఫిక్ ఆర్ వెంకట్ రెడ్డి తో కలిసి పరిశీలించినారు, ముఖ్యంగా పాదచారులు నడిచే ఫుట్ పాత్ లు ఆక్రమణలకు గురైనవి కావున తొలగించాలని, అదేవిధంగా రోడ్డు కి ఇటువైపులా పిచ్చి మొక్కలు చెట్ల పొదలు, పెరగకుండా చూడాలని, రోడ్డు మధ్యలో చిన్న చిన్న గుంతలు గుర్తించిన వెంటనే రీపేర్లు చేయాలని, సూచించినారు, ఈ కార్యక్రమంలో దుండిగల్ సర్కిల్ ఏసిపి శ్రీనివాస్, ఇంజనీర్ సురేందర్ నాయక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# హరీష్ రావు సభ ప్రాంగణం పరిశీలన

- ఈనెల 7న గుమ్మడిదలలో రోడ్ షో, సభ



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 7న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే అన్నారం నుంచి గుమ్మడిదల వరకు రోడ్ షో నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు మున్సిపాలిటీ కేంద్రంలో సభ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ పట్నం మాణిక్యం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. సభ ఏర్పాట్లపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేలా నిర్ణయించారు. రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, పార్టీ నాయకులు వెంకట్ రామ్ రెడ్డి , సందీప్ గౌడ్,సంజీవరెడ్డి, సత్తిరెడ్డి, రవీందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ ప్యాట సరిత మహేష్

**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//**దశాబ్దాల కాలం నుండి మహిళా సంఘ భవనం లేక మహిళలు అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వాలు నాయకులు ప్రజాప్రతినిధులు ఎంతో మంది దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో మొదటి నుండి గ్రామ సంఘం భవనం లేక స్వయం సహాయక గ్రూపు సభ్యులు ఎంతో ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యేలు, సర్పంచులు, ప్రభుత్వాలు మారిన భవన నిర్మాణం మాత్రం జరగడం లేదని మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేసేవారు. గ్రామంలో రెండు గ్రామ సంఘాలు వాటి కింద 45 గ్రూపులు ఉన్నాయి. మొత్తం 450 మంది మహిళలు ఈ సంఘాలలో సభ్యులుగా ఉన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని గ్రామాల కంటే చిన్నచింతకుంట గ్రామంలో లోన్ రికవరీలో 100 శాతం చెల్లిస్తున్నటువంటి గ్రామం, అయినప్పటికీ గ్రామంలో ప్రత్యేక భవనం లేక మొదటి



నుండి గ్రామంలోని వేరు వేర ప్రాంతాలలో గ్రామ సంఘం సమావేశాలు నిర్వహించేవారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ అదనపు భవనంలోనీ ఓ గదిలో గ్రామ సంఘం సమావేశాలు ప్రతినెల నిర్వహించేవారు. సర్పంచ్ చొరవతో ప్రస్తుతం 10 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నేడు ప్రత్యేక భవన నిర్మాణానికి సర్పంచ్ ప్యాట సరిత మహేష్ భూమి పూజ చేశారు. తమకు ప్రత్యేక భవనం నిర్మాణం జరుగుతున్నందుకు గ్రామ సంఘాల మహిళలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ మల్లేశం, ఏపీఎం సంగమేశ్వర్, ఉప సర్పంచ్ వజ్జ పెంటయ్య, వార్డ్ మెంబర్లు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డే

- కొంపలు ముంచే సీఎం మాటలు నమ్మొద్దు: బండి సంజయ్



**కరీంనగర్/హుజూరాబాద్/జమ్మికుంట/హైదరాబాద్, ఫిబ్రవరి 5 :** రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మునిసిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ.500 కోట్ల నిధులు తీసుకువస్తానని హామీనిచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీని ఆదరించారని, దీంతో ప్రధాని వద్దకు వెళ్లి పంచాయతీలకు రూ.259 కోట్లు తెచ్చామని తెలిపారు. మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంతో పాటు ఆ జిల్లాలోని హుజూరాబాద్, జమ్మికుంటలో నిర్వహించిన బహిరంగ సభలు, స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ల్లో ఆయన మాట్లాడారు. బీజేపీని గెలిపిస్తే హుజూరాబాద్, జమ్మికుంట రూపు రేఖలు మారుస్తానని హామీనిచ్చారు. ఎవరు అడ్డొచ్చినా ఎన్నికలు అయిపోగానే హుజూరాబాద్ స్టేడియం నిర్మాణం పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకుంటానన్నారు. హుజూరాబాద్ అభివృద్ధి కోసం కేంద్రం కేటాయించిన నిధులతో జరిగిన పనులపై ముద్రించిన బుక్‌లెట్‌ను ఇంటింటికీ పంపుతానన్నారు. 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.19.57 కోట్లు, అమృత్ రూ.16.25 కోట్లు, స్వనిధి ద్వారా 4,377మందికి రూ.7.63 కోట్లు, పట్టణ మౌలిక సదుపాయాల (యూఐడీఎఫ్) ద్వారా రూ.36 కోట్లు కేంద్రం ఇచ్చిందన్నారు. బీజేపీకి మోసం చేయడం రాదని, దొంగ హామీలివ్వడం చేతకాదని.. కాంగ్రెస్, బీఆర్ఎ?సల మోసపు మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని వ్యాఖ్యానించారు. మంచి పాలన కోసం ఒక్కసారి బీజేపీకి అవకాశమివ్వాలని కోరారు. మునిసిపల్ ఎన్నికల్లో కాంగట?్రసను గెలిపిస్తే ఇంటి పన్ను, నల్లా పన్ను, వ్యాపార పన్నులు పెంచడం ఖాయమన్నారు. ఈ కాంగ్రెస్ సర్కారు రోడ్డు మీద నడిచే వారిపై కూడా ట్యాక్స్ వేసే పరిస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో కరీంనగర్‌కు రూ.1,400 కోట్లు ఇచ్చానంటూ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెప్పారని సంజయ్ మండిపడ్డారు సీఎంకు దమ్ముంటే ఆ నిధులు ఎప్పుడు ఇచ్చారు.. ఏయే అభివృద్ధి పనులకు ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రాన్ని నిందించడం విచిత్రంగా ఉందన్నారు. కేసీఆర్ ఇచ్చే ఆ మూటలను అధిష్ఠానానికి పంపుతూ రేవంత్‌రెడ్డి తన సీఎం సీటును కాపాడుకుంటున్నాడని దుయ్యబట్టారు. ఆ విషయం ఆయన ఒప్పుకొంటే కేసీఆర్ సంగతి తామే చూసుకుంటామన్నారు. ‘జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి బండి సంజయ్ 7 రూపాయలైనా తెచ్చాడా అని అంటున్నాడు. నేను చేసిన అభివృద్ధి పనులు, తెచ్చిన నిధుల వివరాలు బుక్‌లెట్ ఆయన ఇంటికి, సచివాలయానికి పంపుతా.. చదువుకోవాలి. కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.1,500 కోట్ల నిధులు తెచ్చా.. ఇవ్వాళ రేవంత్ వస్తే, ఎల్లుండి ఆయన అన్న అసదుద్దీన్ ఒవైసీ వస్తున్నాడు. ఇద్దరూ మాట్లాడుకునే వస్తున్నారు. దొంగ మాటలతో కొంపలు ముంచే సీఎం మాటలు నమ్మి మోసపోవద్దు. అసలు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేశారా..? మహిళలకు నెలకు రూ.2500, తులం బంగారం, 4 వేల పెన్షన్, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చారా..?’ అని ప్రశ్నించారు.ఏయే అభివృద్ధి పనులకు ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రాన్ని నిందించడం విచిత్రంగా ఉందన్నారు. కేసీఆర్ ఇచ్చే ఆ మూటలను అధిష్ఠానానికి పంపుతూ రేవంత్‌రెడ్డి తన సీఎం సీటును కాపాడుకుంటున్నాడని దుయ్యబట్టారు. ఆ విషయం ఆయన ఒప్పుకొంటే కేసీఆర్ సంగతి తామే చూసుకుంటామన్నారు. ‘జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి బండి సంజయ్ 7 రూపాయలైనా తెచ్చాడా అని అంటున్నాడు. నేను చేసిన అభివృద్ధి పనులు, తెచ్చిన నిధుల వివరాలు బుక్‌లెట్ ఆయన ఇంటికి, సచివాలయానికి పంపుతా.. చదువుకోవాలి. కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.1,500 కోట్ల నిధులు తెచ్చా.. ఇవ్వాళ రేవంత్ వస్తే, ఎల్లుండి ఆయన అన్న అసదుద్దీన్ ఒవైసీ వస్తున్నాడు. ఇద్దరూ మాట్లాడుకునే వస్తున్నారు. దొంగ మాటలతో కొంపలు ముంచే సీఎం మాటలు నమ్మి మోసపోవద్దు. అసలు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేశారా..? మహిళలకు నెలకు రూ.2500, తులం బంగారం, 4 వేల పెన్షన్, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చారా..?’ అని ప్రశ్నించారు.

# బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

- 16 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి అలేటి శ్రీనివాసరెడ్డి

ప్రజల ఆశీర్వాదంతో సర్పంచిగా నేడు కౌన్సిలర్ దీవించండి

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** అభివృద్ధి కావాలంటే కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి 16వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఆలేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గతంలో సర్పంచిగా గెలిచి బొంతపల్లి గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారంతో కృషి చేశామని మరింత అభివృద్ధి పరిచే దిశగా ప్రజలు మరొకసారి అవకాశం ఇచ్చి కౌన్సిలర్ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరుకుంటున్నాను అన్నారు గత రెండు సంవత్సరాలు గడిచిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధిని మరిచి కాలయాపన





చేస్తుందని ఎద్దేవా చేశారు ఆరు గ్యారంటీలతో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా సంక్షేమ పథకాలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు చేరిందని ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు ఉండేదని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నేడు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నార.

# అభివృద్ధి-సంక్షేమ బీఆర్ఎస్ కే సాధ్యం :17వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి సురభి కుమార్ గౌడ్

- కాంగ్రెస్ దొంగ హామీలను నమ్మొద్దు





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొత్తపల్లి గ్రామంలోని 17వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి సురభి కుమార్ గౌడ్ వీరభద్ర కాలనీ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, బిఆర్ఎస్ పార్టీకి మద్దతు కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి సురభి కుమార్ గౌడ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి ఎన్ని సేవలు చేసినా మా సేవను వాడుకున్నారే తప్ప మమ్మల్ని గుర్తించలేదని ఆవేద వ్యక్తం చేశారు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బొత్తపల్లి మాజీ సర్పంచ్ నవీన శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు వినోద్,వెంకట్ రెడ్డి, మహిళలు యువకులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరవేయాలి

- కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మున్సిపాలిటీల్లో అభివృద్ధి





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మీడియాతో మాట్లాడిన బిజెపి మున్సిపల్ ఇంచార్జ్ వెంకట రమణ,జిల్లా కౌన్సిల్ సభ్యుడు పలుగు గోవర్ధన్ రెడ్డి, 18 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి రాజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మున్సిపాలిటీల్లో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ పీఠంపై బీజేపీ జెండాను ఎగరవేసేలా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ,సత్తి, కిషోర్,కిషోర్,హరి,శ్రీకాంత్ రెడ్డి,వెంకట్,సాయి,విజయ్, బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

